

## పీఎం అయినా రాజీనామా చేయాల్సిందే: అమిత్ షా

- అమిత్ షా ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూ ఇచ్చారు
- 'బ్లాక్ బిల్లు' నిరసనలపై ఘాటుగా స్పందించారు
- ఉన్న వ్యక్తి లేకుండా దేశం నడవదా అన్నారు
- జైలు నుండి ఏ నాయకుడైనా పాలన చేయగలరా
- పీఎం స్వయంగా పీఎం పదవిని ఇందులో చేర్చారు
- గతంలో ఇందిరా గాంధీ 39వ సవరణ తీసుకువచ్చారు

**విశాలభారతి, నేషనల్:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రతిపక్షాల తీరును తీవ్రంగా విమర్శించారు. రాజ్యాంగంలోని 130వ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేస్తున్న 'బ్లాక్ బిల్లు' నిరసనలపై ఆయన

2లో


# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 26.08.2025 | 24 క్యారెట్లు 10,151.00 | కిలో వెండి 1,31,000 | 29 °C | సంపుటి:3 | సంచిక:238

www.vishalabharati.com




## రేవంత్ రెడ్డి అన్న ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా?

- హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ అతలాకుతలం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు
- దుర్గం చెరువుపై రేవంత్ రెడ్డి అన్న అక్రమ నిర్మాణాలు
- పేదల ఇళ్లను హైడ్రా కూలగొడుతుతుందన్నారు
- పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు
- ఇల్లు కూల్చి వేస్తుందన్న భయంతో మహిళ ఆత్మహత్య
- ఆర్ఆర్ టాక్స్ పేరుతో వసూళ్లు చేస్తున్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ నగర వృద్ధి అతలాకుతలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్టీఎల్ లో సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అక్రమంగా కట్టిన ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా అని ప్రశ్నించారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా, పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని

... మిగతా 2 లో



- ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- దుందుభి, బీమా భవనాలుగా నామకరణం
- కొత్తగా డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌కు శంకుస్థాపన
- అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాలని కోరారు
- ఉస్మానియా అనే పదం తెలంగాణకు ప్రత్యామ్నాయం

**చదువుతో పాటు పోరాటాన్ని నేర్పింది ఉస్మానియా**

వర్సిటీ అభివృద్ధికి రూ.1,000 కోట్లు సిద్ధం

2 లో

# ఫామ్ హౌస్‌లో మానవ మృగాలు: సీఎం

### ఓయూలో రూ.90 కోట్లతో వసతి గృహ భవనాలు

గతంలో కళకళలాడిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రస్తుతం కళా విహీనంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఓయూలో రూ.90 కోట్లతో నిర్మించిన వసతి గృహ భవనాలను ఆయన ప్రారంభించారు. వాటికి దుందుభి, బీమా వసతి భవనాలుగా నామకరణం చేశారు. కొత్తగా డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌కు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం పాల్గొన్నారు.

- విశాలభారతి, నేషనల్



## ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్‌కు శిక్ష తప్పదు: టీ పీసీసీ చీఫ్

- కరీంనగర్ కార్యకర్తలతో సమావేశమైన మహేశ్ కుమార్ గౌడ్
- రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ ఉండదన్నారు
- పది మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత చూద్దాం
- ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలి
- లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం కుంగిపోయింది
- గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిచింది
- జనహిత పాదయాత్ర వల్ల బీజేపీ, భరాసకు కడుపు నొప్పి
- కార్యకర్త త్యాగ ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ ఉండదన్నారు టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్. కరీంనగర్ కార్యకర్తల మీటింగ్ లో మాట్లాడిన ఆయన.. పది మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్ పై సెటైర్ వేశారు. లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ వాళ్లను దోషులుగా

... మిగతా 2 లో



## ఓట్ చోరీ కాదు.. రాహుల్ గాంధీ బ్రెయిన్ చోరీ

- తెలంగాణలో సైతం ఓట్ చోరీ వివాదం
- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్ర వ్యాఖ్యలు
- బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు స్ట్రాంగ్ కౌంటర్
- నిజామాబాద్ బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం
- రాహుల్ గాంధీ బ్రెయిన్ చోరీ అంటూ మండిపడ్డారు
- ఏ ఓటర్ లిస్టుతో కాంగ్రెస్ అధికారం చేపట్టిందో
- అదే లిస్ట్‌తోనే బీజేపీ కూడా గెలిచిందన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో సైతం ఓట్ చోరీ జరిగిందంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్ చందర్ రావు స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. మహేష్ కుమార్ ఓట్ చోరీ అంటున్నారు కదా.. ఇది ఓట్ చోరీ కాదు.. రాహుల్ గాంధీ బ్రెయిన్ చోరీ అంటూ మండిపడ్డారు. ఏ ఓటర్ లిస్టుతో కాంగ్రెస్ అధికారం చేపట్టిందో అదే ఓటర్ లిస్ట్‌తోనే బీజేపీ కూడా గెలిచిందన్నారు.
సోమవారం, ఆగస్టు 25 నిజామాబాద్ బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రామ్ చందర్‌రావు.. కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు.
ప్రధానంగా లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ చోరీ జరిగిందనే అంశాన్ని ఇక్కడ రామ్ చందర్‌రావు ప్రస్తావించారు. మరి కాంగ్రెస్ ఎంపీలు సైతం దొంగ ఓట్లతో గెలిచారా? అంటూ ప్రశ్నించారు.
' ముస్లింలకు రిజర్వేషన్‌లు పెంచి బీసీల రిజర్వేషన్‌లు తగ్గించే కుట్ర కాంగ్రెస్ చేస్తోంది. రాష్ట్రంలో కృత్రిమ యూరియా కొరతకు కాంగ్రెస్ కుట్రలు చేస్తుంది.

2 లో

## రేవంత్ జేబులో కత్తెర పెట్టుకుని తిర్గుతుండు!



- ఇందిరాపార్క్ వద్ద ఆశవర్కర్లు నిరసన
- పాల్గొన్న మాజీ మంత్రి హరిష్ రావు
- సీఎం రేవంత్ రెడ్డి పర్యటనపై స్పందన
- దమ్ముంటే పోలీసులు లేకుండా ఓయూకి వెళ్లాలి
- ఉద్యమ సమయంలో రేవంత్ టీడీపీలో ఉన్నారు
- విద్యార్థిసంఘాల నాయకుల్ని అరెస్ట్ చేశారు
- భయాందోళన పరిస్థితులు క్రియేట్ చేశారన్నారు
- ఉద్యోగ నోటిఫికేషన్ పేరుతో మోసం చేశాడన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ ప్రస్తుతం కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్‌ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా రాజకీయాలు హీట్ ఎక్కాయి. ఇప్పటికే కాళేశ్వరం, ఫోన్ టాపింగ్ వ్యవహరాలు పీక్స్ లో ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఓయూ పర్యటన నేపథ్యంలో చోటు చేసుకున్న పరిణామపై మాజీ మంత్రి తన్నీరు హరిష్ రావు సీరియస్ అయ్యారు.

2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం
26.08.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com






# ఫామ్ హౌస్‌లో మానవ మృగాలు: సీఎం

ఉస్మానియా వర్సిటీని సందర్శించాలని వీసీ ఆహ్వానించారని, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాలని కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉస్మానియా వర్సిటీ అనే పదం తెలంగాణకు ప్రత్యామ్నాయ పదమని పేర్కొన్నారు. ఉస్మానియా వర్సిటీ, తెలంగాణ అవిభక్త కవలలు లాంటివన్న సీఎం, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, చెన్నారెడ్డి, జైపాల్‌రెడ్డి ఉస్మానియా వర్సిటీ నుంచి వచ్చిన వారేనని గుర్తు చేశారు. తెలంగాణలో ఏదైనా సమస్య వచ్చినా, ఉద్యమానికి పురిటిగడ్డ ఉస్మానియా వర్సిటీయేనని అన్నారు.

మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉస్మానియా వర్సిటీని బతకనివ్వరని, ఓయూలో లేఅవుట్లు చేసి ప్లాట్లు వేస్తారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చదువు కోవడానికి ఏమి కావాలో చెబితే అన్నీ ఇస్తానని, ఓయూకు నిధులు కావాలంటే వేరే వాటికి నిలిపైనా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. చదువుతో పాటు పోరాటాన్ని నేర్పింది ఉస్మానియా వర్సిటీయేనని, యాదయ్య తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులయ్యారని గుర్తు చేశారు. ఉస్మానియా వర్సిటీకి ఐపీఎస్, ఐఏఎస్ లాంటి గొప్ప గొప్ప వ్యక్తులను అందించిన గొప్ప చరిత్ర ఉందన్నారు. వందేళ్లలో ఓయూకు వీసీగా దళితుడిని నియమించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్న సీఎం, గత పాలకులు కుట్రపూరితంగా ఓయూను నిర్వీర్యం చేయాలని చూశారని మండిపడ్డారు.

"విద్యా ప్రమాణాలు పెంచుకోవాలంటే నేను చేయగల్గింది ఏంటో చెప్పండి. పేదరికం మాకు కొత్తదనం కాదు, చుట్టం కాదు. పేదరికం మా జీవన విధానంలో ఒక భాగం. విద్యార్థులు మీకు ఇబ్బంది కలిగించిన వారికి మీ నిరసన తెలపండి. మీ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వాళ్లను అడ్డుకుంటే అభివృద్ధి ఎలా జరుగుతుందో ఆలోచించుకోవాలి. ప్రపంచంలో పోటీపడేటట్లుగా ఒక ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ స్థాయిలో ఓయూను అభివృద్ధి చేసుకుందాం. మీకోసం రూ.1,000 కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వానికి ఏ అభ్యంతరం లేదు" –సీఎం రేవంత్ రెడ్డి

ఉస్మానియా వర్సిటీలో చదువుకున్న వారికి చాలా అవకాశాలు వచ్చాయన్న రేవంత్ రెడ్డి, యువ నాయకత్వం దేశానికి అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. దేశానికి అతిపెద్ద సంపద యువతేనని, ఉస్మానియా వర్సిటీ చదువులకే కాకుండా పరిశోధనలకు వేదిక కావాలని ఆకాంక్షించారు. పాఠశాలలు, కళాశాలలను గంజాయి పట్టి పీడిస్తోందని, సమాజంలో మత్తు పదార్థాల ప్రవాహం విస్తరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కళకళలాడిన ఓయూ ప్రస్తుతం కళా విహీనంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్న ఆయన, విద్యార్థులకు తాను ఇచ్చేది నాణ్యమైన విద్య మాత్రమేనని, తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని తెలిపారు. చదువు ఒక్కటే అన్నింటికి పరిష్కారం అని విద్యార్థులకు సూచించారు. తాను సీఎం అయ్యాక సామాజిక బాధ్యతగా వర్సిటీలకు వీసీలను నియమించినట్లు తెలిపారు.

విద్యార్థుల కోసం పని చేయునివారిని వ్యతిరేకించండని, విద్యార్థుల సమస్యలు చూసి పరిష్కరించాలని చూసే వారిని వ్యతిరేకించాలో వద్దో ఆలోచించుకోవాలని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తాను మళ్లీ ఓయూకు వచ్చే రోజు పోలీసులు ఎవరినీ అరెస్టు చేయవద్దని, మళ్లీ ఓయూకు వచ్చి ఆర్ట్స్ కాలేజీ వద్దనే సభ పెడతామని ఆయన చెప్పారు. ఆర్ట్స్ కాలేజీ వద్దకు వచ్చిన రోజు ఒక్క పోలీసును కూడా



పెట్టవద్దన్నారు. ఒకవేళ విద్యార్థులు తనను అడ్డుకుని ప్రశ్నిస్తే చిత్తశుద్ధితో సమాధానం చెబుతానన్న సీఎం రేవంత్, డిసెంబర్‌లో ఆర్ట్స్ కళాశాల వద్ద సభ పెడితే తాను వస్తానని అన్నారు. డిసెంబర్‌లో సభ పెట్టి మీకు కావాల్సిన అన్ని పనులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. 60 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చి, నియామక పత్రాలు అందించినట్లు తెలిపారు.

విద్యార్థులకు అనుమానాలు ఉంటే నివృత్తి చేస్తానన్న సీఎం రేవంత్, అధికారం పోయిన వారికి బాధ ఉంటుందని అన్నారు. మీరు అందరూ ఆశీర్వదిస్తేనే సీఎం పదవి చేపట్టానని, సమస్యలు ఉంటే చెప్తే అన్నీ పరిష్కరిస్తానని చెప్పారు. కోదండరాంను ఎమ్మెల్సీగా ఉంటే సుప్రీంకోర్టుకు వెళ్లి రద్దు చేయించారని ఆక్షేపించారు. మళ్లీ 15 రోజుల్లో కోదండరాం ఎమ్మెల్సీ అవుతారని ప్రకటించారు. అబద్ధాల సంఘానికి అధ్యక్షులుగా తండ్రీకుమారులు ఉంటారని పరోక్షంగా విమర్శలు చేశారు. సాంకేతిక నైపుణ్యంతో ఏఐని తెచ్చామన్న సీఎం రేవంత్‌రెడ్డి, హెచ్‌సీయూలో ఏఐ ద్వారా ఏనుగులు, సింహాలను పెట్టారని దుయ్యబట్టారు. ఏనుగులు, సింహాలను ప్రభుత్వం చంపుతున్నట్లు ప్రచారం చేశారని మండిపడ్డారు. తెలంగాణలో ఏనుగులు, సింహాలు లేవని, మానవ రూపంలో మృగాలు ఉన్నాయని, అవి ఫాంహౌస్‌లో ఉన్నాయని ఎద్దేవా చేశారు.

42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు లేదా తర్వాత తెచ్చిన ఆర్డినెన్స్ కు రాష్ట్రపతి ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ఇది జరిగే అవకాశం తక్కువగా ఉండటంతో కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీలకు సీట్లు కేటాయించేలా నిర్ణయం తీసుకొని ఎన్నికలకు వెళ్లాలని దాదాపు నిర్ణయించింది. పీఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు ప్రత్యామ్నాయాలను నేతల ముందుంచారు. మంత్రులతో ఏర్పాటు చేసిన కమిటీ 26వ తేదీలోగా నివేదిక ఇవ్వాలని సూచించారు. ఆ తర్వాత న్యాయ సలహా తీసుకొని 29వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు.

29వ తేదీన మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్న తర్వాత కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం సీట్లు ఇచ్చి ఎన్నికలను వెళ్లాలనుకొంటే ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సంఘానికి నివేదిస్తారు. కాగా, ఇప్పటికే ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసుకొని ఉన్నందున మొదటి వారంలో షెడ్యూలు ప్రకటించే అవకాశం ఉంది. అటు బీఆర్ఎస్ సైతం ఎన్నికలకు సిద్ధమని చెబుతోంది. ప్రభుత్వం పైన వ్యతిరేకత ఉందని.. తమకు కలిసి వస్తుందని అంచనా వేస్తున్నారు. బీజేపీ సైతం ఈ ఎన్నికల ద్వారా తమ బలం పెరిగిందనే విషయం స్పష్టమవుతోందని చెబుతున్నారు. దీంతో, తెలంగాణలో ఈ ఎన్నికల సమరం ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారనున్నాయి.

## రేవంత్ రెడ్డి అన్న ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా?

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ హైడ్రా తన ఇల్లు కూల్చి వేస్తుందన్న భయంతో ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల బ్లాక్ మెయిల్ దందాల కోసమే హైడ్రా పని చేస్తుందని ఆరోపించారు. పేదవాళ్ల కడుపు కొట్టడం, బిల్డర్లను బెదిరించడం, ఆర్ఆర్ టాక్స్ పేరుతో వసూళ్లు చేస్తున్నారని ప్రధానమంత్రి స్వయంగా చెప్పారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు.

బీఆర్ఎస్ బీఫామ్‌పై గెలిచి పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి...దమ్ముంటే ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. రేవంత్ తన 20 నెలల పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిన మంచిని చూపించి...ఉప ఎన్నికలకు వెళ్లాలని ఛాలెంజ్ విసిరారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకున్నారని కేటీఆర్ ప్రశంసించారు. కాంగ్రెస్ నాయకుల బ్లాక్ మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుందని ధ్వజమెత్తారు. హైడ్రా అరాచకాలతోనే హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుప్పకూలిందని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పుల కంటే ఎక్కువ అప్పులను కేవలం 20 నెలల కాలంలోనే చేసిన రేవంత్ రెడ్డికి, తాను చేసిన అభివృద్ధిని చెప్పుకునే దమ్ముందా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కేటీఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్ లో బీఆర్ఎస్ కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపులలో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు. హిందూ ఆడబిడ్డలకు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండుగలకు ప్రాధాన్యత నిచ్చినట్టు తెలిపారు.

బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎన్నడూ రియల్ ఎస్టేట్లో నాయకులు వేలు పెట్టలేదని, కబ్జాలు, గూండాగిరి చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కానీ 20 నెలల్లోనే హైడ్రా పేరుతో కాంగ్రెస్ నాయకులు అరాచకం సృష్టించారని దుయ్యబట్టారు. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా పట్టించుకోకుండా పేదల ఇళ్లు కూల్చివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్లలో రెండు లక్షల 85 వేల కోట్ల అప్పు చేస్తే, రేవంత్ రెడ్డి 20 నెలల్లోనే రెండు లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు. కేసీఆర్ ఆ అప్పుతో హైదరాబాద్ లో 42 ఫ్లైఓవర్లు, అత్యాధునిక ఆసుపత్రులు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు కట్టారని, కానీ రేవంత్ ఒక్క కొత్త బ్రిడ్జి కానీ, మోరీ కానీ కట్టిండా అని ప్రశ్నించారు. కేసీఆర్ 70 లక్షల మంది రైతు ఖాతాల్లో 70 వేల కోట్లు వేస్తే, రెండు లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ ఏం చేశారని నిలదీశారు. 200 ఉన్న పెన్షన్ ను కేసీఆర్ ప్రభుత్వం 2000 చేస్తే, రేవంత్ ఏం చేసిండని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు.

## పీఎం అయినా రాజీనామా చేయాల్సిందే: అమిత్ షా

(మొదటి పేజీ తరువాయి)

ఘాటుగా స్పందించారు. ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు కీలక అంశాలపై చర్చిస్తూ.. ప్రతిపక్షాలపై తీవ్రంగా మండిపడ్డారు. "జైల్లో ఉన్న వ్యక్తి లేకుండా దేశం నడవదా?" అనే అభిప్రాయాన్ని తాను, బీజేపీ గట్టిగా తిరస్కరిస్తున్నామని అమిత్ షా స్పష్టం చేశారు. జైలు నుండి ప్రధాని, ముఖ్యమంత్రి లేదా ఏ నాయకుడైనా పాలన చేయగలరా అని ఆయన ప్రశ్నించారు. 130వ సవరణ బిల్లుతో పాటు.. ప్రస్తుతం దేశంలో చోటు చేసుకున్న మార్పులపై ఆయన స్పందించారు. వీటితో ముఖ్యంగా 130వ సవరణ బిల్లు, ఉపరాష్ట్రపతి ఎన్నికల గురించి ఆయన వివరంగా మాట్లాడారు. ఒక్కో అంశంపై అమిత్ షా ఏం మాట్లాడారో ఒకసారి చూద్దాం.



**130వ సవరణ బిల్లుపై...**

ఈ బిల్లు పరిధిలోకి ప్రధానమంత్రి పదవిని కూడా చేర్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పట్టుబట్టారని అమిత్ షా తెలిపారు. "ఒక ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి, ఏ నాయకుడైనా జైలు నుండి దేశాన్ని నడపగలరా? అది మన ప్రజాస్వామ్య గౌరవానికి తగినదేనా?" అని దేశ ప్రజలను, ప్రతిపక్షాలను ప్రశ్నించాలనుకుంటున్నానని షా ఏఎన్ఐ ఇంటర్వ్యూలో చెప్పారు.

**ప్రధాని మోదీ నిర్ణయం...**

ప్రధానమంత్రి స్వయంగా పీఎం పదవిని ఇందులో చేర్చారు. గతంలో ఇందిరా గాంధీ 39వ సవరణ తీసుకువచ్చారు (న్యాయ సమీక్ష నుండి ప్రెసిడెంట్, వీపీ, పీఎం లను రక్షించడానికి). నరేంద్ర మోదీ తనకు వ్యతిరేకంగా ఒక రాజ్యాంగ సవరణను తీసుకువచ్చారు, దాని ప్రకారం ప్రధానమంత్రి జైలుకు వెళితే రాజీనామా చేయాల్సి ఉంటుంది" అని అమిత్ షా వివరించారు.

కాంగ్రెస్‌పై విమర్శలు... యూపీఏ పాలనలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం దోషులుగా తేలిన ఎంపీలను రక్షించడానికి ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చిందని, దానిని రాహుల్ గాంధీ బహిరంగంగా చింపివేశారని అమిత్ షా గుర్తు చేశారు. సత్యేంద్ర జైన్ కేసులో ఆప్ చేసిన ప్రచారానికి కాంగ్రెస్ బలయిందని అన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ మంత్రిగా ఉన్నప్పుడు, దోషిగా తేలినా, అప్పీల్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు సభ్యత్వం రద్దు కాకుండా ఉండేలా కాంగ్రెస్ ఆర్డినెన్స్ తీసుకువచ్చిందని షా విమర్శించారు.

**ఉపరాష్ట్రపతి అభ్యర్థిపై...**

ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఎంపికను అమిత్ షా సమర్థించారు. రాష్ట్రపతి తూర్పు భారతదేశం నుంచి ఉన్నారు, ప్రధాని పశ్చిమ, ఉత్తర భారతదేశం నుంచి ఉన్నారు కాబట్టి, ఉపరాష్ట్రపతి అభ్యర్థి దక్షిణ భారతదేశం నుంచి ఉండటం సహజమని షా చెప్పారు. రాధాకృష్ణన్ సుదీర్ఘ రాజకీయ జీవితం గడిపారని, ఆయన చాలా పరిణతి చెందిన రాజకీయ నాయకుడని అమిత్ షా అన్నారు.

## ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్‌కు శిక్ష తప్పదు: టీ పీసీసీ చీఫ్

(మొదటి పేజీ తరువాయి)

తేలిస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారు కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ కు శిక్ష తప్పదని హెచ్చరించారు. గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిపించారని ఫైర్ అయ్యారు.

సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. జనహిత పాదయాత్ర వల్ల బీజేపీ, భరాస కు కడుపు నొప్పి వస్తుంది. కార్యకర్త త్యాగ ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజల్లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను వదిలిపెట్టుకోబోమన్నారు. పేదవారి జీవిత కాల స్వప్నమైన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాం. పథకాలు రాని 10 శాతం వారే ఇబ్బంది పెడుతున్నారు .దీనిపై కార్యకర్తలు దృష్టి పెట్టాలి. బండి సంజయ్ వ్యాఖ్యల వల్లే బీసీ బిల్లు పెండింగ్ లో ఉంది.



దేవుడి పేరు చెప్పకుండా బండి సంజయ్ మళ్ళీ గెలుస్తారా?.అంబానీ, అదానీలకు కేంద్ర ప్రభుత్వం దోచి పెడుతుంది. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గిన పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గలేదు?. 12 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ ఏం చేసింది.? రాష్ట్రంలో జరిగిందంతా కాంగ్రెస్ హయంలోనే జరిగింది.

42 బీసీ రిజర్వేషన్స్ లో ముస్లింలకు 5.8 శాతం మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే 4 శాతం ఉంది. అయినా బీజేపీ 10 శాతం అని తప్పుడు ప్రచారం చేస్తోంది. బీజేపీ ఎంపీల వల్ల బీసీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని అన్నారు మహేశ్ కుమార్ గౌడ్.

కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లు 10 నెలలు ఖచ్చితంగా పార్టీ కోసం పనిచేయాలన్నారు తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్. కొత్తగా పార్టీలోకి వచ్చే వారికి అవకాశాలు ఉంటాయి కానీ పాత వారికి ముందు అవకాశం వస్తుందన్నారు. కరీంనగర్ లో కార్యకర్తల మీటింగ్లో మాట్లాడిన మీనాక్షి నటరాజన్.. ఓట్ చోరీ నీ ఆపాలంటే ఓటర్ లిస్ట్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు మీనాక్షి నటరాజన్ . ఎన్నికల సంఘం బీజేపీకి ఫ్రంటల్ ఆర్గనైజేషన్ గా పని చేస్తోందని ఆరోపించారు మీనాక్షి నటరాజన్. కార్యకర్తల మనోభావాలు తెలుసుకునేందుకే అందరితో మాట్లాడామని చెప్పారు.

## మన్సురాబాద్‌లో ఘనంగా ఏషియన్ ఫార్మసీ ప్రారంభం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
మన్సురాబాద్ డివిజన్ సహారా రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఏషియన్ ఫార్మసీని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సహారా రోడ్డులో ఫార్మసీని ప్రారంభించినందుకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. వినియోగదారులకు నాణ్యమైన మందులు అందించి వారి మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. వారు ఇలాంటి బ్రాంచీలు మరెన్నో ప్రారంభించి వ్యాపార రంగంలో ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు యశ్వంత్, నరేష్, శివ, ఉపేందర్, సాయి మాట్లాడుతూ.. తమ రెండవ బ్రాంచ్ ను సహారా రోడ్డులో ప్రారంభించినందుకు సంతోషంగా ఉందన్నారు. తమ షాప్ లో అన్ని కంపెనీల మందులు లభిస్తాయని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా అన్ని రకాల మందులపై డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలియజేశారు. పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మన్సురాబాద్ డివిజన్ బీఆర్ఎస్ యువ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి, బిజెపి సీనియర్ నేత కాసం వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలను కేటాయించాలి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని వాటిని కొంతమంది పెద్దలు కబ్జాలు చేస్తున్నారు అని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ఆధ్వర్యంలో నిరసన ర్యాలీని నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం లస్కర్ కూడా గ్రామా రెవిన్యూ సర్వేనెంబర్ 84 లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి ఉన్నదని ఇందులో అర్హులైన ప్రజలకు 1996లో సర్టిఫికెట్లను అందజేయడం జరిగిందని అన్నారు, కానీ వాటిని ఇప్పుడు ఆ స్థలానికి కొందరు పెద్దలు కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు, సిపిఎం అబ్దుల్లాపూర్ మెట్టు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమి మీదకు వెళ్ళి జెండాలను పాతలోనే అన్నారు, లబ్ధిదారులతో కలిసి 84 సర్వే నెంబర్లు ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని చదును చేసి అక్కడ జెండాలను పాతినట్లు తెలిపారు, అర్హులైన నిరుపేదలకు ప్లాట్లు దక్కేందుకు సిపిఎం పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ, మండల పార్టీ నాయకులు వర్కాల ముత్యాలు, మేడిపల్లి శ్రీశైలం, గుండె శివకుమార్, సత్యనారాయణ,సుమలత, శీను,బిక్షపతి,గుండె ఉషయ్య, శ్రీనివాసు, జి యాదయ్య, హరీష్ లస్కర్ గూడ గ్రామ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ జేబులో
## కత్తెర పెట్టుకుని తిర్గుతుండు!

- ఇందిరాపార్క్ వద్ద ఆశవర్కర్లు నిరసన
- పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు
- సీఎం రేవంత్ రెడ్డి పర్యటనపై స్పందన
- దమ్ముంటే పోలీసులు లేకుండా ఓయూకి వెళ్లాలి
- ఉద్యమ సమయంలో రేవంత్ టీడీపీలో ఉన్నారు
- విద్యార్థిసంఘాల నాయకుల్ని అరెస్ట్ చేశారు
- భయాందోళన పరిస్థితులు క్రియేట్ చేశారన్నారు
- ఉద్యోగ నోటిఫికేషన్ పేరుతో మోసం చేశాడన్నారు

రేవంత్ పాలనపై మరోసారి తీవ్ర స్థాయిలో పంచ్ లు వేశారు. హరీష్ రావు.. ఆశవర్కర్లు నిరసన చేపట్టిన ఇందిరాపార్క్ వద్ద ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. దమ్ముంటే పోలీసులు లేకుండా ఓయూ కి వెళ్లాలని సీఎంకు సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రేవంత్ టీడీపీలో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు.

రేవంత్ ఓయూ పర్యటన ఉందని అనేక మంది విద్యార్థిసంఘాల నాయకుల్ని పోలీసులు అరెస్ట్ లు చేశారన్నారు. ఓయూను తమ ఆధీనంలో తీసుకుని ఎక్కడ చూసిన ఇనుప కంచెలు వేసి భయాందోళన పరిస్థితులు క్రియేట్ చేశారన్నారు. గతంలో టీడీపీలో రేవంత్ ఉన్నప్పుడు తెలంగాణ ఉద్యోమ సమయంలో .. ఓయూ కి వెళ్తే విద్యార్థులు ఇయ్యర మయ్యర అందుకున్నారని గుర్తు చేశారు. దీంతో సందులవడి ఉరికిన విషయాన్ని గుర్తు చేశారు.

ఎన్నికల సమయంలో జాబ్ క్యాలెండర్ అని, భారీగా ఉద్యోగ నోటిఫికేషన్ లు అంటూ విద్యార్థుల్ని మోసం చేశాడన్నారు. రేవంత్ వెంటనే.. ఓయూలో.. విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఓయూ సాక్షిగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దీనితో పాటు.. ఎప్పటిలోగా విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తావో చెప్పాలన్నారు.

ఓయూకు వెళ్తున్నడని మూడు రోజుల నుంచి విద్యార్థులను అరెస్టులు చేయించారన్నారు. గజంకో పోలీసు పెట్టారని అన్నారు. ఓయూలో బీఆర్ఎస్ హయాంలో సబితమ్మ కొబ్బరికాయ కొట్టిన బిల్డింగ్ ను ప్రారంభించేందుకు పోయిండని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కట్టిన దానికి రిబ్బన్ కత్తిరించిండు. కత్తెర జేబుల పెట్టుకొని తిరుగుతున్నడు రేవంత్ రెడ్డి అంటూ ఏకిపారేశారు.

హైదరాబాద్ ఫ్లై ఓవర్లు కేసీఆర్ కట్టించినవే.. పోతడు రిబ్బన్ కట్ చేస్తాడు .. తమదే క్రెడిట్ అన్నట్లు ప్రవర్తిస్తాడని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ హయాంలో కట్టినవి ఓపెన్ చేసుడు తప్ప కొత్తగ ఓ దవాఖాన కట్టింది లేదని, ఓ బ్రిడ్జి కట్టింది లేదని, ఓ బిల్డింగ్ కట్టింది లేదంటూ హరీష్ రావు రేవంత్ సర్కారుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## ఓట్ చోరీ కాదు.. రాహుల్ గాంధీ బ్రెయిన్ చోరీ

- తెలంగాణలో సైతం ఓట్ చోరీ వివాదం
- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్ర వ్యాఖ్యలు
- బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు స్ట్రాంగ్ కౌంటర్
- నిజామాబాద్ బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం
- రాహుల్ గాంధీ బ్రెయిన్ చోరీ అంటూ మండిపడ్డారు

దీనిపై మంత్రులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, సృష్టిస్తున్న కృత్తిమ కొరత. రాష్ట్రం లో కాంగ్రెస్ నేతలు యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. యూరియా సమస్య పై కాంగ్రెస్ పార్టీ రైతులను రెచ్చ కొడుతుంది. ఓటమి భయం తో.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం భయ పడుతుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తోడు దొంగలు..ఈ రెండు పార్టీలకు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదు. పసుపు బోర్డు నిజామాబాద్ లో ఏర్పాటు చేయటం మామూలు విషయం కాదు' అని రామ్ చందర్ రావు స్పష్టం చేశారు.

కాగా, నిన్న(ఆదివారం, ఆగస్టు 24) టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలోనూ దొంగ ఓట్లున్నాయి.దొంగ ఓట్లతోనే ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచారు. దొంగ ఓట్లు లేకపోతే బండి సంజయ్ గెలిచేవారు కాదు. బండిసంజయ్ బీసీ కాదు.. దేశ్‌ముఖ్. కులం మతం లేకపోతే బీజేపీ గెలవదు. దేవుడి పేరుతో మేం ఎన్నడూ ఎన్నికలప్పుడే దేవుడే గుర్తుకొస్తాడు. బీఆర్ఎస్ మూడు ముక్కలైంది.నాల్గవ ముక్క కోసం ఇంకొకరు ఎదురుచూస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు తప్ప.. వేరే పార్టీకి అవకాశం లేదు'అని వ్యాఖ్యానించారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం
26.08.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



## రవాణ శాఖ కార్యాలయంలో స్తంభించిన సేవలు



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
మణికొండ లోని ఆర్టీఏ కార్యాలయంలో సేవలు నిలిచిపోయాయి. విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించాలని ప్రభుత్వ ఆదేశాలతో మణికొండలో 5 కిలో మీటర్ల మేర విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్స్ ను అధికారులు కట్ చేశారు. కేబుల్స్ తొలగింపుతో ఆర్టీఏ కార్యాలయానికి ఇంటర్నెట్ కట్ అయింది. దీనితో సేవలు నిలిచిపోయాయి. వందల సంఖ్యలో కార్యాలయానికి చేరుకున్న దరకాస్తుదారులు ఇబ్బందికి గురయ్యారు. మంగళవారం నుండి సేవలు పునరుద్ధరించనున్నట్లు రవాణ శాఖ అధికారులు పేర్కొన్నారు.



## ఉచితంగా బియ్యం పంపిణీ

**ఆర్మూర్, విశాలభారతి:**
రక్ష స్వచ్ఛంద సేవ సంస్థ ఆర్మూర్ వారి ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణంలోని జీరాయత్ నగర్ లో గల విద్య హై స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన అవ్వకు బువ్వ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల పేద వృద్ధులకు ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున 50 మందికి సోమవారం ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపకులు ఖందేష్ శ్రీనివాస్ మాట్లాడుతూ రక్ష స్వచ్ఛంద సేవ సంస్థ తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. తమ వంతు సహకారంగా మానవసేవయే మాధవసేవ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి విద్య ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షులు జిందం నరహరి, ఎస్ జి శ్రీకాంత్, కోశాధికారి గోనే శ్రీధర్, భేతు గంగాధర్, తులసి పట్వారి, మిర శ్రావణ్, రాజు, శరత్, విష్ణు ,సాయి, గంగ మోహన్, మహేష్, కళ్యాణ్ ,రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలి

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ప్రతి ఒక్కరూ తమకళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలని అంతర్జాతీయ వెంట్రిలాక్విస్ట్, మెజీషియన్ సామ్ గుంటి పేర్కొన్నారు. సర్వేంద్రియానం ప్రధానమని తెలిపారు. సోమవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలోని రఘు రామనగర్ లో చైతన్య రూరల్ డెవలప్మెంట్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అత్యాధునికహొ హొ వైద్య పరికరాలతో నిర్వాహకులు కంటి పరీక్షలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతీ ఒకరు తమ కళ్ళను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. పెరుగుతున్న కాలుష్యం కారణంగా కళ్ల సమస్యలు వస్తున్నాయన్నారు. చైతన్య రూరల్ డెవలప్మెంట్హొసోషల్ సర్వీస్ సొసైటీ గతంలో చాలాసార్లు వైద్య శిబిరాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. సన్ సిటీ, బండ్ల గూడ, బుద్వేల్, కిస్మత్ పూర్ ప్రాంతాల నుండి వచ్చిన 226 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా 171 మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించినట్లు తెలిపారు. త్వరలో వారికి అందజేస్తామని క్యాంప్ ఆర్గనైజర్ కొల్లి శ్యాంబాబు తెలియజేశారు.
అదేవిధంగా సుమారు 84 మందికి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లిహొరాజేందర్ రెడ్డి, నాయకులు టింకు రెడ్డి, రఘురామ నగర్ కాలనీ కమిటీ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన కార్యవర్గ సభ్యులకు కళ్లెం శుభాకాంక్షలు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని శివశక్తి నగర్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం స్థానిక హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని వారి నివాసంలో వద్ద మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ ఎన్నికల్లో రెండవసారి కాలనీ అధ్యక్షులుగా ఎన్నికైన ఎర్ర శ్రీకాంత్ ని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీవాసులకు నిత్యం అందుబాటులో ఉంటూ కాలనీ అభివృద్ధి పనులకు ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు ఎర్ర శ్రీకాంత్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు జి. ఆంజనేయులు, పుల్లయ్య, ఉపేందర్, సోమిరెడ్డి, యం. మల్లికార్జున్, రమేష్,వెంకటేష్,పి. మల్లికార్జున్, పవన్ కుమార్ తోపాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




## బూజు పట్టినా కేకులు అమ్మకాలు

**తొర్రూర్, విశాలభారతి:**
తొర్రూరు పట్టణ కేంద్రంలోని బెంగుళూరు అయ్యంగార్ బేకరీ సిబ్బంది లాభాల కోసం ఎంతవరకు దిగజారతారో మరోసారి బయటపడింది. కాలం చెల్లిన కేకులు బూజు పట్టినా వాటిని ఎలాంటి జాగ్రత్తలు లేకుండా విక్రయించడం స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఆదివారం సాయంత్రం ఓ కుటుంబం పెళ్లిరోజు సందర్భంగా బేకరీలో కొనుగోలు చేసిన కేక్ తిని ప్రజలు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బాధితులను వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి తరలించగా, వైద్యులు కాలం చెల్లిన ఆహారం వల్లే ఫుడ్ పాయిజనింగ్ లక్షణాలు కనిపిస్తున్నాయి అని తేల్చారు. ఈ సంఘటనతో పట్టణంలో కలకలం రేగింది. కుటుంబ సభ్యులు బేకరీపై గొడవకి దిగారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఒకవైపు బేకరీలు పేరుకు బ్రాండ్లతో మోసం చేస్తుంటే.. లోపల మాత్రం నాసిరకం పదార్థాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు, అంటూ స్థానికులు మండిపడుతున్నారు. కాలం చెల్లిన పదార్థాలను దాచిపెట్టి అమ్మడం ఎంత నిర్లక్ష్యమో అధికారులు గమనించాలని డిమాండ్ చేస్తున్నారు. సాధారణ పౌరుడు తన పిల్లల కోసం కేక్ కొనుక్కుంటే.. అది ప్రాణానికి ముప్పుగా మారడం ఏమిటి..? ఇలాంటి సంఘటనలు ఆగాలంటే సంబంధిత అధికార విభాగం వెంటనే బేకరీపై దాడులు చేసి, శాంపిల్స్ సేకరించి, కఠిన చర్యలు తీసుకోవాలి అని ప్రజలు గళమెత్తుతున్నారు. ఈ ఘటనతో తొర్రూరు పట్టణంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. చిన్నపిల్లల నుండి పెద్దవారివరకు బేకరీ ఉత్పత్తులు తరచుగా తీసుకుంటారు. అలాంటప్పుడు ఇలాంటివి బయటపడటం ప్రజలను మరింత భయాందోళనలకు గురిచేస్తోంది.

# తక్షణమే యూరియాను సరఫరా చేయాలి




**మహబూబాబాద్, విశాలభారతి:**
సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ,మరియు అఖిల భారత రైతు- కూలీ సంఘం( ఏఐకేఎంఎస్ )సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం కలెక్టర్ కి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు-కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కామ్రేడ్ సనప పొమ్మయ్య, బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా మైదాన ప్రాంతంలో అరకొర వర్షాలతో రైతాంగం బోర్లు బావుల ద్వారా అష్ట కష్టాలు పడి సేద్యం చేసి నాట్లు వేసినారు చల్లుదామంటే యూరియా అందుబాటు లేక మహా ఇబ్బంది పడుతున్నారు. పైరులు దెబ్బతింటున్నవి ప్రభుత్వపరంగా గాని, బహిరంగ మార్కెట్లో కానీ యూరియా అరకొరగా దొరుకుతుంది.
అధికారుల కనుసన్నలలో రాజకీయ నాయకుల చాటుమాటు సిఫారసులతో బహుకొద్దీ మందికి యూరియా లభిస్తున్నది. దీనికి తోడు బ్లాక్ మార్కెట్ లో రైతుల అత్యవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ఉన్న కొద్దిపాటి యూరియాను అధిక ధరలకు అమ్మి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇంకా కొంతమంది అక్రమ వ్యాపారులు గోడౌన్లలో, నిలువ కేంద్రాల్లో, అక్రమంగా యూరియాను దాచి రాత్రికి రాత్రి అమ్ము కుంటున్నారు.
ప్రభుత్వం అదిగో యూరియా తెప్పిస్తున్నాం, ఇదిగో రేపు వస్తుంది. అని ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం శూన్యం. ప్రభుత్వం అలసత్వాన్ని, మొద్దు నిద్రను వీడి తక్షణమే యూరియాను దిగుమతి చేసుకొని ఈ సీజనుకు సరిపడా రైతాంగానికి తక్షణమే ఇవ్వాలన్నారు. లేనట్లయితే సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ,అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రైతాంగంతో పెద్ద ఎత్తున ఆందోళన పోరాట ఉద్యమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. "అదునాపదదునా" అన్నట్లుగా ఇంకా ఆలస్యం జరిగితే వరి పంట తీవ్రంగా దెబ్బతింటుంది. ప్రభుత్వం చేతులు కాలినాక ఆకులు పట్టుకున్న చందంగా ప్రభుత్వం. వ్యవహరించకూడదని అన్నారు. తక్షణమే అక్రమంగా నిలువ చేసిన గోడౌన్ల పై అధికార యంత్రాంగం దాడులు నిర్వహించి అక్రమార్కులపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలి. అలాగే సన్న,చిన్నకారు, పేద రైతాంగానికి సబ్సిడీపై సరిపడినంత యూరియాను తక్షణమే సరఫరా చేయాలి. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, అఖిల భారత రైతు- కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ ఎస్.కె మదార్, ఆరెం కోటక్క, జవ్వాజి బాలయ్య, జాటోత్ భి క్షపతి, హెచ్చ్ యాకయ్య, జిన్నా కవిత, లింగా చారి, కృష్ణ, సరిత, కాటమరాజు, ఎర్రయ్య, ధారావత్ సుమన్, గణేష్, భానోత్ వీరన్న, సట్ల యాకయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి



**తొర్రూరు, విశాలభారతి:**
గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేలా సహకారం అందించాలని తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్ తెలిపారు. ఈనెల 27 నుంచి గణేష్ ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ని పోలీస్ స్టేషన్లో వినాయక చవితి నిర్వాహకుల తో సమావేశం నిర్వహించారు. సీఐ గణేష్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తో కలిసి డిఎస్పీ మాట్లాడారు. వినాయక చవితి ఉత్సవాలకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపడుతామని తెలిపారు. రోడ్డుపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువుల వద్ద నిమజ్జన పాయింట్లు ఏర్పాట్లు చేయాలని, బండ్‌ను పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన సమయంలో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని, విగ్రహాలను ఏర్పాటుచేసే చోట సరిపడా లైటింగ్ ఉండేలా చూసుకోవాలని సూచించారు.
నిమజ్జన పరిసర ప్రాంతాల్లో శానిటేషన్ పకడ్బందీగా నిర్వహించాలని , మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని పోలీసుశాఖను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్, అదనపు ఎస్ఐలు శివరామకృష్ణ, అంజమ్మ, ఎంపీ ఓ పూర్ణచందర్ రెడ్డి, డిటి నరసయ్య, మున్సిపల్ మేనేజర్ కట్టా స్వామి, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## నాలాలో గుర్తు తెలియని శవం లభ్యం



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
శంషాబాద్ మండలంలోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో హుడా కాలనీ నుండి రాజీవ్ గృహకల్ప వెళ్ళే రోడ్ లో వున్న ఫిరంగి నాలా లో సుమారు 35-40 సంవత్సరాల మధ్య వయస్సు గల ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి చనిపోయి బాగా కుళ్ళిపోయిన స్థితిలో ఉండగా పోలీస్ వారు గమనించి, అట్టి శవాన్ని ఉస్మానియా హాస్పిటల్ కి తరలించారు. మృతిని వివరాలు:మృతుని ఒంటి పై మెరూన్ మరియు ్సనల్ల రంగు గీతాలు గల టీ షర్ట్ డార్క్ బ్లూ రంగు పాయింట్ దుస్తులు దరించి వున్నాడు. ఇట్టి మృతదేహాన్ని ఎవరైనా గుర్తిస్తే రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ పోలీసు స్టేషన్ లో సంప్రదించగలరు. మరిన్ని వివరాలకై 8712511862 నంబరును సంప్రదించండి.

## కళాజాత బృందంచే అవగాహన

**ఆర్మూర్, విశాల భారతి:**
నందిపేట మండలంలోని బాద్గుణ గ్రామంలో సోమవారం నందిపేట్ పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత బృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్యామ్ రాజ్ మాట్లాడుతూ యువకులు మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని సూచించారు. డ్రగ్స్, గంజాయి, మద్యం తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు, . యువకులు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ వాడాలని, మరియు మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు, మహిళల రక్షణ కోసం, ఏవైనా అసౌకర్యానికి గురైనప్పుడు షి టీం 8712659795 నెంబర్ కు లేదా డయల్ 100కు కాల్ చేయాలన్నారు. మొబైల్



పోగొట్టుకున్నప్పుడు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేయవచ్చు. సైబర్ మోసానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫోన్ చేయాలని అన్నారు. వినాయక చవితి సందర్భంగా మండపాల నిర్వాహకులు నియమాలను పాటించాలని తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. స్మార్ట్ ఫోన్ సోషల్ మీడియాతో యువకులు కాలక్షేపం చేస్తూ విలువైన కాలాన్ని వృధా చేస్తున్నారని అన్నారు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై సరైన అవగాహన లేకపోవడంతో మోసపోతున్నట్లు వివరించారు. సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ఎ ఎస్సై వెంకటేశ్వర్లు కళాబృందం సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ క్యాషియర్ కమ్మరి,శ్రీనివాస్, అకౌంటెంట్ బ్యాగరీ భోజేందర్, నారాయణ, సంతోష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం
26.08.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com




## ప్రమాదాలు కాదు.. ప్రశాంతత కావాలి



**విశాలభారతి, కుషాయిగూడ:**
గణపతి నవరాత్రులలో కావాల్సింది ప్రమాదాలు కాదు, ప్రశాంతత అని, ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా, అన్ని జాగ్రత్తలు పాటించాలని మండప నిర్వాహాకులను కుషాయిగూడ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి కోరారు. అణుపురం ఫంక్షన్ హాల్లో సోమవారం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం సీఐ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మండపాల వద్ద డీజేలకు పర్మీషన్ లేదని, లేట్ నైట్ సౌండ్ లకు పర్మీషన్ లేదని, ఇతరులకు ఇబ్బంది కలుగకుండా, సౌండ్ పొల్యూషన్ లేకుండా ప్రశాంతంగా కార్యక్రమాలు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ రాజు, ఎస్.ఐలు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, సతీష్, విజయ్ తదితరులు ఉన్నారు.

# మనసున్న మారాజు కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని రాఘవేంద్ర కాలనీలో భారతీయ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ వారు సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో 18-07-2025వ తేదీన నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిర పరీక్షలకుగాను రోజు ఉచితంగా పరికరాలను అందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని వృద్ధులకు చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు, నెక్ బెల్టులు , నడుము బెల్టులు,నెక్ బెల్టులు, నీ క్యాప్స్ మొదలగు యంత్రాలను వినికిడి, కీళ్లనొప్పుల సమస్యలు ఉన్న వృద్ధులకు పంపిణీ చేయడం జరిగింది.



వృద్ధులకు చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు నడుము, నెక్ బెల్టులు పంపిణీ

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో ఇలాంటి అనేక సేవా కార్యక్రమాల నిర్వహిస్తుందని, భారత ప్రభుత్వం అలీయావర్ జంగ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ & హియరింగ్ డిజేబిలిటీస్ సంస్థ హయత్ నగర్ డివిజన్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని గతంలో ఉచిత కంటి పరీక్ష కేంద్రంలో కంటి అద్దాలు దాదాపు గా 500 రూపాయలు విలువ చేసే యంత్రాంగాలను 80 మంది వృద్ధులకు పంపిణీ చేయడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందజేస్తున్న డా " శ్రీదేవి కి వారు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.
ఈ యొక్క కార్యక్రమంలో రాఘవేంద్ర కాలనీ సీనియర్ సిటిజన్, సంక్షేమ సంఘం మహిళా నాయకురాళ్లు, దేవాలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**ఆర్మూర్ ,విశాలభారతి:**
గంజాయి అమ్ముతున్న వ్యక్తిని పట్టుకున్నట్లు ఆర్మూర్ పట్టణ సిఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పెర్కిట్ గ్రామానికి చెందిన ఖలీద్ ఆలూరు బైపాస్ రోడ్డులో గంజాయి అమ్ముతున్నాడనే సమాచారం మేరకు వెళ్లి పోలీసులు అతని పట్టుకుని 36 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని మన్మాడ్ ప్రాంతం నుండి గంజాయిని తీసుకువచ్చి ఆర్మూర్ ప్రాంతంలోని యువకులకు విక్రయిస్తున్నాడని అన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. గంజాయిని ఎవరైనా విక్రయిస్తే డయల్ 100 కు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ సూచించారు.

## సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**తిరుమలగిరి, విశాలాభారతి:**
తిరుమలగిరి మండల పరిధిలో లో తాటిపాముల గ్రామంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఎం పి నిధులతో అంచనా విలువ 20 లక్షల రూపాయలతో నిర్మించ నున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్లను నిర్మించేందుకు ఎటువంటి నిధులను కేటాయిస్తున్నారని ఆయన చెప్పారు. అలాగే జిల్లా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సొంత గ్రామంలో సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ నీలం నుండి మంజూరు చేశారని ఆయన చెప్పారు. గ్రామాలలో రోడ్డు సౌకర్యం కోసం నిరంతరం కృషి చేస్తున్నాని అని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా తాను సాధన సభ్యునిగా ఎన్నికైన మధ్య కాలంలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్ల తో పాటు గ్రామాలకు రహదారి నిర్మాణాలను చేపట్టానాని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ హరిప్రసాద్,



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పేరాల వీరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్,మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య,తాటిపాముల గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ, ఎర్ర యాదగిరి తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వినాయక చవితి మండపాలపై సమీక్ష సమావేశం

**ఎల్బినగర్, విశాలభారతి:**
వినాయక చవితి పండగ నిర్వాహణకు మన్సూరాబాద్ డివిజన్ లో కాలనీ సంక్షేమ సంఘం భవనాలలో మరియు వివిధ మండపాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని ఈ మేరకు సరూర్ నగర్, హయత్ నగర్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో, సర్కిల్ కు సంబంధించిన వివిధ డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొని పలు అంశాలను లేవనెత్తారు. ఈ సమీక్షలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సంస్కృతికి ప్రతీక వేల సంఖ్యలో మండపాలు ఏర్పాటు చేస్తుంటారు కాబట్టి వినాయక మండపాల వద్ద తగిన మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైయినేజ్ పొంగకుండా చర్యలు, వెలుతురు, తాగునీటి ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించి మరియు వర్షాకాలం దృష్ట్యా డివిజన్లో ప్రతీ చర్య ముందు గానే ప్రణాళికలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మన్సూరాబాద్ పెద్ద చెరువు వద్ద మరియు హయత్నగర్ ఎంపీడీఓ ఆఫీస్ ఆవరణంలో తాత్కాలిక తాగునీటి కౌంటర్లు, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు చేయాలి. వినాయక శోభాయాత్ర మార్గాల్లో రోడ్డుల మరమ్మత్తులు, కిందికి ఉన్న చెట్ల కొమ్మలు తొలగించాలని,స్ట్రీట్ లైట్ల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. శానిటేషన్,కెమికల్ స్ప్రే,



పాల్గొన్న GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

పారిశుధ్య సిబ్బంది సమృద్ధిగా మోహరింపు చేయాలని అన్నారు. ఈ సమీక్ష ద్వారా మన్సూరాబాద్ డివిజన్ లో వినాయక చవితి పండగ ముందు నుంచే అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరాన్ని %+వీజ% డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్పష్టం చేశారు. వినాయక చవితి పండుగ మరియు నిమజ్జన శోభాయాత్రల సందర్భంగా భక్తులకు అండగా ఉండేలా అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు చింతల అరుణ సురేందర్ యాదవ్, కళ్లెం నవజీవన్ రెడ్డి, వనస్థలిపురం, నాగోల్ సిఐలు మహేష్,మక్బూల్ జాని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సకాలంలో రైతులకు యూరియా అందించాలి

**సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ నందు వినతి పత్రం అందజేత**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలోని రైతులకు సకాలంలో యూరియాను అందించాలని ఎమ్మార్వో కార్యాలయం నందు సోమవారం ఉదయం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ... అబ్దుల్లాపూర్మెట్ మండల నందు ఉన్నటువంటి రైతులకు సకాలంలో యూరియాను అందించాలని, రైతులకు యూరియా ఇవ్వకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు అని, రైతులకు వెంటనే యూరియా సప్లై చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్టు మండల(యం ఆర్ ఓ లేనందున )సీనియర్



అసిస్టెంట్ రమేష్ వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి,రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం మాధవరెడ్డి,సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల్ కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్, అబ్దుల్లాపూర్ మెట్టు మండల్ సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, నారాయణరెడ్డి, అనిల్, యస్ కే ముదీప్, కే వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బుటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ వినాయకుడిని ప్రతిష్టించే ప్రతి ఒక్కరికి మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మన హిందూ సంప్రదాయాలు కాపాడుతూ గౌరవించుకోవాలని ప్రతి ఒక్కరికి ప్రతిగా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను.

- చౌటుప్పల్, విశాలభారతి



## జాతీయ స్థాయి పోటీలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

**చౌటుప్పల్, విశాలభారతి:**
విద్యార్థులు చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వలన శారీరక దృఢత్వం,మనోధైర్యం, మేధస్సు తమకు తాము రక్షించుకోడానికి దోహదపడుతుందని కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ గుత్తా కవిత గోపాల్ రెడ్డి అన్నారు. హైదరాబాదులో జరిగిన 26వ జాతీయ స్థాయి కుంగ్ఫూ కరాటే పోటీలలో కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ కనబరిచినట్లు పతకాలు కైవసం చేసుకున్నట్లు వారు తెలిపారు. సోమవారం పాఠశాల ఆవరణంలో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారం వెండి బ్రాంచ్ పథకాలను విద్యార్థులకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి రమేష్ గౌడ్,శిక్షకులు వి అనిల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## బీజేపీ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంబించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమానికి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్,మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,చౌటుప్పల మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి,దూడల బిక్షపతి గుజ్జుల సురేందర్ రెడ్డి,ఉడుగు యాదయ్య గౌడ్ భక్తుల జంగయ్య గౌడ్ చినుకుని మల్లేశం యాదవ్ ములుగు వెంకటేశం గౌడ్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి రమణ గోని శంకర్ పోలోజు శ్రీధర్ బాబు ఆల చిరంజీవి కయితి రమేష్ గౌడ్ దుర్గా కృష్ణ యాస అశోక్ రెడ్డి పబ్బతి శేఖర్ గౌడ్, పుట్టపర్తిని బాలరత్నం నాటి మల్లేష్ గౌడ్ పర్నే శ్రీనివాస్ రెడ్డి పి శ్రీనివాస్ చారి బర్మ నాగరాణి నూనె మాధవి దిండు భాస్కర్ గౌడ్ కట్ట కృష్ణ మునగాల తిరుపతిరెడ్డి వనం సత్యనారాయణ బద్దం రవీందర్ గౌడ్ కోయడ స్వామి గౌడ్ అల్మాస్పేట గౌతమ్ బోయ సంజీవ తంగేళ్ల వెంకటేశం తాటి శ్రీనివాస్ మునుకుంట్ల వెంకటేశం గౌడ్ నూనె సహదేవ్ రాధారం సత్తయ్య లగోని పాండు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై ఎంఆర్ఓకి వినతిపత్రం

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బస్వ భాస్కర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చింత సృజన్ కుమార్ పాల్గొని వారు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదవారికి ప్రతి గ్రామంలో గ్రామ సభలలో లబ్ధి దారులను ఎంపిక చేసి ఇల్లు మంజూరు చేయాలనీ, గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు లబ్ధి దారుల ఎంపిక చేసి పంపిణీ చేయాలి, ప్రభుత్వం పాఠశాలలో మౌలిక సదుపాయలు ఏర్పాటు చేయాలనీ, గ్రామాలలో తాగు నీటి సమస్య సీసీ రోడ్ల నిర్మాణం, సింగిల్ ఫేజ్ కరెంట్ సరఫరా, అలాగే ప్రతి గ్రామానికి ప్రజా రవాణా వ్యవస్థ, మెరుగుపడే విధంగా చూడాలని అక్రమ ఇసుక రవాణా ఆపాలి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూఎంఆర్ఓ గారికి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దుబ్బ రాజశేఖర్, జనగామ జిల్లాకౌన్సిల్ సభ్యులు రాజోజూ నరసింహ చారి,మాజీ మండల అధ్యక్షులు కాసాని సత్తయ్య, భాస్కర్, పెదగోని రాజు,సంగీ రాజు, తిరుపతి నాయక్, సత్తిరెడ్డి, అన్వేష్, శ్రీను నాయక్,శంకర్ నాయక్,ఉప్పల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ

**చౌటుప్పల్ విశాలభారతి:**
భారత్ సేవా సహకారఫోరం చౌటుప్పల ఆధ్వర్యంలో బసవరాజ్ శ్రీనివాస్ సౌజన్యంతో బి ఎస్ ఎస్ ఎఫ్ ట్రస్ట్ సభ్యులు బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలో
తెలంగాణ చాంబర్స్ చైర్మన్ రెడ్డి రాజు చేతుల మీదుగా మట్టి విగ్రహాల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత్ సేవ సహకార ఫోరం గత దశాబ్ద కాలం నుండి సమాజ సేవలు ముందుండి అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా ఉన్నది గత కొన్ని సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల్లో మట్టి వినాయకుల పంపిణీ ఉచితంగా నిర్వహిస్తా ఉంది. చౌటుప్పల పురపాలక కేంద్రంలో ట్రినిటీ హై స్కూల్ వద్ద ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలంతా కూడా మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఈ కార్యక్రమం ముఖ్య అతిథి వెన్ రెడ్డి రాజు కోరారు భారత్ సేవ సహకార ఫోరం సంస్థ చౌటుప్పల్ ప్రాంతంలో కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందని ఇలాంటి సంస్థలు ముందుకు వచ్చి ప్రజాసేవలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బి.ఎస్.ఎస్ ఎఫ్ సంస్థ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ ని అభినందిస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవిబి కృష్ణారావు ప్రిన్సిపల్ డాక్టర్ మంజుల దేవి కేబుల్ అధినేత పోలో శ్రీనివాస చారి శ్రీలత దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## కాలిపోయిన స్క్రాప్ గౌడం.. కేసు నమోదు

**విశాలభారతి, కుషాయిగూడ:**
ప్రమాదవశాత్తు ఓ స్క్రాప్ గౌడం అగ్నికి ఆహుతి అయ్యింది. ఈ ఘటన ఆదివారం రాత్రి కుషాయిగూడ పోలిస్టేషన్ పరిధిలోని సాయి కృష్ణ నగర్ లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఆదివారం రాత్రి సుమారు 9:40 గంటల సమయంలో డయల్ 100కి అగ్ని ప్రమాదం జరిగిందని సమాచారం వచ్చింది. దానితో అలర్ట్ అయిన కుషాయిగూడ పోలీసులు ఫైర్ స్టేషన్ కి సమాచారం ఇచ్చి, స్థానికులతో సుమారు 6 గంటలపాటు కష్టపడి మంటలను అదుపులోకి తెచ్చారు. జమ్మిగడ్డలో నివాసముండే స్క్రాప్ గౌడం యజమాని కొంతం ప్రవీణ్ తన గౌడంలో ఫైర్ ఆక్సిడెంట్ ఎలా జరిగిందని, ఇది ప్రమాదవశాత్తు జరిగిందా లేక ఎవరైనా కావాలనే చేశారా అనే విషయాలు తెలుసుకుని, తనకు జరిగిన సుమారు 30 లక్షల ఆస్తి నష్టానికి కారకులను శిక్షించి, న్యాయం చేయాలని బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి తెలిపారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.